




బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని సీనియర్ సివిల్ జడ్జి, లోక్ అదాలత్ జడ్జి కె. వాణి పేర్కొన్నారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి మంగళవారం వాణి కోడూరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలికల వసతి గృహాన్ని సందర్శించారు.ఆమె బాలికల వసతి గృహాన్ని పరిశీలించారు. అక్కడ పిల్లలకు భోజన వసతులు ఉండేందుకు బెడ్స్, మరుగుదొడ్ల వసతులను తనిఖీ చేశారు.వాణి మాట్లాడుతూ తదుపరి అవసరమైతే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించాలని ఆమె సూచించారు. స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ మరియు నళిని ఉన్నారు.



మాట్లాడుతున్న లోక్ అదాలత్ జడ్జి కె వాణి

మున్సిపల్ కార్మికులకు రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థలో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ మున్సిపల్ కార్మికులకు గత 14 రోజుల సమ్మె కాలం వేతనాలు చెల్లించాలని, 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, చనిపోయిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. మంగళవారం ఈ సమస్యలకు జిల్లా అధికారులు పరిష్కారం చూపించాలంటూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు నగరపాలక సంస్థ కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ముందు కార్మికులు ధర్నా కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు రూరల్ కార్యదర్శి కె. పెంచల నరసయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మనోజ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్పొరేషన్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఏ ఒక్క సమస్య పరిష్కారం లభించలేదన్నారు. 60 సంవత్సరాలు నిండిన మున్సిపల్ కార్మికులను ఏ ప్రభుత్వమూ చేయని విధంగా కూటమి ప్రభుత్వం అర్ధాంతరంగా రిటైర్మెంట్ చేసి ఉద్యోగాలు తొలగించడం దారుణమన్నారునగర గౌరవ ధ్యక్షులు కత్తి శ్రీనివాసులు, సిఐటియు ఉపాధ్యక్షులు కొండా ప్రసాద్, సిఐటియు నాయకులు పి సూర్యనారాయణ, ఎం సుధాకర్, దేశమూర్తి, మాల కొండయ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వజ్రమ్మ, కామాక్షమ్మ, మల్లీశ్వరి శ్రీనివాసులు, భాగ్యమ్మ, రావమ్మ పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు

కాలువల నిర్మాణానికి కమిషనర్ హామీ

ప్రజాశక్తి-నెల్లూరు : స్థానిక 16 డివిజన్ లోని జగదీష్ నగర్ 4,5,6,7 వీధుల్లో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ ఇచ్చారని స్థానిక సిపిఎం నాయకులు ఆర్ శ్రీనివాసులు తెలిపారు. మంగళవారం ఈ ప్రాంతంలో కమిషనర్ పర్యటించగా ప్రజల సంతకాల తోకూడిన కోరుతూ ప్రజల నుండి సేకరించిన సంతకాలతో కూడిన వినతిపత్రం అందజేశారు. శీనయ్య, రవి చౌదరిగారు, సుధాకర్, రాజేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయండి

నెల్లూరు :విశాఖలో డిసెంబర్‌లోజరిగే సిఐటియు జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని మంగళవారం సిఐటియు రూరల్ కమిటీ సభ్యులు కరపత్రాలు పంపిణీ చేశారు. రోడ్డు మార్జిన్ వ్యాపారస్తుల సంక్షేమ సంఘం (సిఐటియు) రూరల్ కమిటీ ఆధ్వర్యంలో అయ్యప్ప గుడి నుంచి కొండాయపాలెం గేట్ వరకు కరపత్రాలు పంపిణీ చేశారు. సిఐటియు రూరల్ అధ్యక్షులు ఎం సుధాకర్ ఉపాధ్యక్షులు పి నరసింహారెడ్డి ఉన్నారు.

వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం తేవాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు

ప్రజాశక్తి -నెల్లూరు

వ్యవసాయ రంగాన్ని నమ్ముకుని జీవిస్తున్న వ్యవసాయ కూలీలకు ఆ రంగంలో పని దినాలు తగ్గిపోతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దడాల సుబ్బారావు పేర్కొన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం నెల్లూరు జిల్లా కమిటీ సమావేశం మంగళవారం నెల్లూరు బాలాజీ నగర్‌లోని డాక్టర్ రామచంద్ర రెడ్డి భవన్ లో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరి మాల్యాద్రి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన దడాల సుబ్బారావు మాట్లాడుతూ ఉత్పత్తి రంగంలో 60 శాతం ఉండటం, వ్యవసాయ రంగంలో కేంద్రంగా ఉన్న వ్యవసాయ కూలీలకు ఆ రంగంలో పని దినాలు తగ్గిపోతున్నాయన్నారు. యాంత్రీకరణ, పంటల సాగు విధిలో పద్ధతిలో వస్తున్న ఆధునిక మార్పుల వల్ల ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాన్ని నమ్ముకున్న కూలీలకు పని దినాలు తగ్గిపోయాయన్నారు. దీంతో వారంతా వ్యవసాయేతర పనులకు వెళ్లి జీవనం సాగించే పరిస్థితులు వచ్చాయన్నారు. ఇలాంటి పరిస్థితులలో వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి సమగ్ర చట్టం తేవాలన్నారు. 60 ఏళ్లు పైబడినకార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. కనీస కూలి రూ. 600 వచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదల కోసంగా వచ్చినటువంటి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేసి గ్రామీణ పేదలను ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఎం మోహన్ రావు ఎస్ కె అన్వర్ భాష ,నక్క రాదయ్య ,బట్ట పెద్దబ్బయ్య, పాదర్తి మస్తానయ్య, బెల్లంకొండ నాగమ్మ ,ఎం లీలావతి భూలోకం కాంతారావు, మోడీ గుంట రామ చంద్రయ్య ,తలారి దేవదానం,తాటి బోయిన నారా యణ గండవరపు విజయ్ కుమార్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దడాల సుబ్బారావు

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి -సైదాపురం : మండల పరిధిలోని తుమ్మల తలుపూరు, దేవర వేమూరు సివాలయాల్లో ఎంపిడిఓ రామ్మోహన్ రెడ్డి, మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆందులో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న మ్యాండేటరీ బయోమెట్రిక్ అప్డేషన్ సిటిజెన్ ఈ కేవైసీ, కౌశలం,వాహన ఆధార్ సీడింగ్ వంటి వివిధ రకాల సర్వేల ప్రోగ్రెస్ గురించి అడిగారు. సిబ్బంది అందరూ సకాలంలో బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని సూచించారు. డిప్యూటీ ఎంపిడిఓ వెంకటరమణ,ఉన్నారు.

విద్యార్థులకు బహుమతులు

ప్రజాశక్తి- ఉలవపాడు : మండలంలోని పెద్ద పట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ,పలు పోటీలలో పాల్గొని ప్రథమ ,ద్వితీయ ,తృతీయ స్థానాలను, కైవసం చేసుకున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్‌కె సలీం బాషా తెలిపారు. కందుకూరులో 69వ ఎస్.జి .ఎఫ్.ఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో పలువురు విద్యార్థులు విజేతలుగా నిలిచిబహుమతులు కైవసం చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు ఇన్‌ఛార్జి ప్రధానో పాధ్యాయుడు కె హరిప్రసాద్ ,పాఠశాల స్టాఫ్ సెక్రెటరీ ఎస్ భాస్కరరావు ,పి.డి దాసరి బాలయ్య తెలిపారు.

జెవివి నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి -గుడ్లూరు : మండల జన విజ్ఞాన వేదిక నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా జన విజ్ఞాన వేదిక బాధ్యులు టీవీ కష్ణకుమార్ తెలిపారు అధ్యక్షులుగా గామా సోమా నాయుడు గౌరవాధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా సిహెచ్ ఆంజనేయులు పిల్లి కలగారెడ్డి ప్రధాన కార్యదర్శిగా సారి సూర్యనారాయణ కోశాధికారిగా అద్దంకి అజయ్ కుమార్ మహిళా కార్యదర్శి శివకవి ప్రసన్నకుమారి కార్యదర్శులు టి వసంతరావు భరద్వాజ మారుతాటి జనార్ధన కన్వీనర్లుగాబి వెంకటేశ్వర్లు బాసం వెంకటేశ్వర్లు ఎంవి శోభారాణి ఉపాధ్యక్షులుగా సిహెచ్ ఆంజనేయులు పిల్లి కలగారెడ్డి ప్రధాన కార్యదర్శిగా సారి సూర్యనారాయణ కోశాధికారిగా అద్దంకి అజయ్ కుమార్ మహిళా కార్యదర్శి శివకవి ప్రసన్నకుమారి కార్యదర్శులు టి వసంతరావు భరద్వాజ మారుతాటి జనార్ధన కన్వీనర్లుగా విద్య విభాగానికి టి చంద్రశేఖర్ ఆరోగ్యం ఇవ్వగానికి తానికొండ పద్మజ సమతా కి ఎంఎల్ నాగమణి యువత గుర్రం ఆదినారాయణ ఎన్నికైనట్లు జెబిబి పరిశీలకులు తెలిపారు.

విద్యార్థులకు వ్యాసర రచన పోటీలు

ప్రజాశక్తి-కందుకూరు :భారత రాజ్యాంగ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, రాజ్యాంగ విలువలు, ఔన్నత్యం పట్ల నేటి విద్యార్థి లోకానికి సంపూర్ణ అవగాహన ఉండాలని కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి పేర్కొన్నారు.మంగళవారం రాజ్యాంగ దినోత్సవ సంబరాలలో భాగంగా కళాశాలలో విద్యార్థులకు వక్తృత్వం, వ్యాసరచన, క్విజ్ పోటీలను నిర్వహించారు. పలువురు విద్యార్థులు కళాశాల స్థాయిలో విజేతలుగా నిలిచి, జిల్లా స్థాయికి ఎంపిక కావడం హర్షనీయమని ప్రిన్సిపల్ షేక్ నాగూర్ వలి గారు తెలిపారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని బి.ఆర్ అంబేద్కర్ కందుకూరు విగ్రహం వద్ద మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా కోటి సంతకాల సేకరణలో భాగంగా మంగళవారం వైసిపి నిరసన కార్యక్రమాన్ని నిర్వహించింది. ముఖ్య అతిథిగా ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు పందిటి.కామరాజు హాజరై మాట్లాడారు. మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి దళితులను చులకన భావంతో చూస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం ఎస్‌సి సెల్ అధ్యక్షులు దగ్గుమాటి కోటయ్య అధ్యక్షత వహించారు. ముప్పవరపు కిషోర్, గేరా మనోహర్, యరమాల నాగభూషణం, పల్నాటి చెన్నయ్య,నన్నం పోతురాజు, పులి రమేష్, వెలిచెర్ల ధనకోటి, వెలిచెర్ల చంద్రశేఖర్ ఉన్నారు.

7న ఎడి కార్యాలయం ఎదుట ధర్నా

నెల్లూరు :చేనేత కార్మికుల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటూ కూటమి ప్రభుత్వ నాయకులు ఎన్నికల సమయంలో చేసిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నగరంలోని ఎడి కార్యాలయం ఎదుట ఈ నెల 7వ తేదీన ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి పి.బాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం మాట్లాడారు. ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘ జిల్లా కన్వీనర్ కటికాల వెంకటేశ్వర్లు, పడవల సుబ్రహ్మణ్యం ఉన్నారు.

పట్టాలు పంపిణీ చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు :33 డివిజన్ పరిధిలో నెలకొని ఉన్న స్థానిక సమస్యలు, ఇంటి పట్టాలు, పెన్షన్ వంటి సమస్యలకు పరిష్కారం చూపించాలని స్థానిక సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం ఆ ప్రాంత సచివాలయ అడ్మిన్‌ను కలిసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం రూరల్ కార్యదర్శి కొండా ప్రసాద్ మాట్లాడారు.ఎస్ కే శంషాద్. ఎస్.కె షబ్బీర్. విజయ. మీనాక్షి. ఎస్.కె ఆయిషా. హమీనా పాల్గొన్నారు.26 వ డివిజన్ సచివాలయం అధికారులకు వినతిపత్రం అందజేశారు.

చెకుముకి పోటీలకు విశేష స్పందన

నెల్లూరు :నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన నగర స్థాయి చెకుముకి సంబరాలకు స్పందన కనిపించింది. జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ. విజయ కుమార్, నగర గౌరవాధ్యక్షులు డాక్టర్ ఎస్. కే. రఫీ, నగర ప్రధాన కార్యదర్శి సి.హెచ్. వి. కష్ణ, నగర అధ్యక్షులు వి. మోహన్ రెడ్డి, జె. వి. వి. సీనియర్ నాయకులు జి. కామయ్య, జె. వి. వి. జిల్లా ఆరోగ్య సబ్ కమిటీ కన్వీనర్ డాక్టర్ కె. శ్రీను నాయక్, చెకుముకి సబ్ కమిటీ కన్వీనర్ ఎన్. పి. సి. ఉదయ భాస్కర్, ప్రజానాట్యమండలి సీనియర్ కళాకారుడు పి విజయ కుమార్ పాల్గొన్నారు.



నెల్లూరులో..

గుడ్లూరు :జెవివి ఆధ్వర్యంలో గుడ్లూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జెవివి జిల్లా బాధ్యులు టివి కష్ణకుమార్ మండల బాధ్యులు ఎన్ భరద్వాజ నేత్రములు మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ గుడ్లూరు ఉన్నత పాఠశాల హెచ్ఎం రామ్మోహన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.

లింగసముద్రం :జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండల స్థాయిచెము చెకుముకి టాలెంట్ టెస్ట్ స్థానిక కమ్మిశెట్టి రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు.హెచ్ఎం ఉమ్మడిశెట్టి మాధవ రావు మాట్లాడారు. పెద్దపవని విద్యార్థులు మొదటి స్థానం సాధించారు. 23 తేదీన జరిగే జిల్లాస్థాయి పరీక్షకు హాజరు కావాలని జెవివి మండల గౌరవాధ్యక్షుడు ఎం .కొండయ్య తెలిపారు.

'మెడికవర్'లో ఆధునిక శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని మెడికవర్ వైద్యశాలలో తీవ్ర అనారోగ్యంతో ప్రాణాపాయస్థితిలో బాధపడుతున్న ఓ రోగికి 'కీ హోల్' విధానంలో పిటిబిడి చికిత్సలు విజయవంతంగా నిర్వహించి ప్రాణాలను కాపాడినట్లు మెడికవర్ వైద్యశాలకు చెందిన వాస్క్యులార్ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్టు నేరెళ్ల కృష్ణ తేజ పేర్కొన్నారు. మంగళవారం మెడికవర్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

ఎస్‌టి నాయకునిపై దాడి హేయం : వైసిపి

ప్రజాశక్తి -నెల్లూరు అర్బన్ : అధికార పార్టీ నాయకులు చేస్తున్న అవినీతి అక్రమాలపై రాష్ట్ర ఎస్టీ సెల్ జాయింట్ సెక్రెటరీ స్థాయిలో బి.గోపాల్ ప్రశ్నిస్తే అతని గొంతు కోస్తారా అని వైసిపి ఎస్‌సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు, టిజెఆర్ సుధాకర్ బాబు ప్రశ్నించారు. మంగళవారం నెల్లూరు అపోలో ఆస్పత్రిలో రెండు రోజుల కిందట టిడిపి కార్యకర్తలు దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న బి.గోపాల్‌ను సుధాకర్ బాబు వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాని గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు.అనంతరం వారు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ సర్వేపల్లి నియోజకవర్గం లో సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆధ్వర్యంలో అతని అనుచరులు చేస్తున్న అవినీతి అక్రమాలపై ప్రశ్నిస్తే కేవలం ఎస్‌టిలు అన్న కారణంగా అతనిపై హత్యా ప్రయత్నం చేశారన్నారు. గోపాల్ కుటుంబానికి వైసిపి అండగా ఉంటుందన్నారు. ఇంకా సుధాకర్ బాబు మాట్లాడారు. వైసిపి నాయకులు ఉన్నారు.

పన్ను వసూళ్లపై అసంతృప్తి

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ :రెవెన్యూ వసూళ్లకు అవకాశం ఉన్నా సిబ్బంది నిర్లక్ష్యంగా ఉన్నారని నగర కమిషనర్ నందన్ రెవెన్యూ అధికారుల పనితీరుపై అసంతప్తి వ్యక్తం చేశారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమీక్ష నిర్వహించారు. పరిపాలనా కార్యదర్శి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు ఉదయం 8 గంటలకు ఖచ్చితముగా రెవిన్యూ వసూళ్లకు వారి వారి సచివాలయ పరిధిలో అందుబాటులో ఉండేటట్లు రెవెన్యూ అధికారులు పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ చెన్నుడు టిపిఆర్ఓ వాసు బాబు, రెవిన్యూ ఆఫీసర్లు సమద్, శ్రీనివాసులు ఉన్నారు.

షాపింగ్ కాంప్లెక్స్ ఖాళీ

ప్రజాశక్తి-కందుకూరు :

పట్టణంలోని బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వద్ద ఉన్న షాపింగ్ కాంప్లెక్స్ ను మంగళవారం పోలీసులు, మున్సిపల్ ఉద్యోగులు బలవంతంగా ఖాళీ చేయించారు. బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ ఆవరణలో ఉన్న స్థలాన్ని కొద్ది సంవత్సరాల కిందట అద్దెకివ్వడానికి నోటిఫికేషన్ ఇచ్చారు. ఆ సందర్భంలో సూరం వేణుగోపాల్ రెడ్డి అనే వ్యక్తి పేరుతో పట్టణంలోని వైసిపికి చెందిన కొందరు వ్యక్తులు టెండర్ దక్కిం చుకున్నారు. ఆ మేరకు నిర్మాణాలు చేపట్టారు. నిర్మాణాలకు మున్సిపల్ అనుమతి లేదంటూ అధికారులు అభ్యంతరం పెట్టారు. ఈ మేరకు నోటీసులు కూడా ఇచ్చారు. నోటీసులకు సమాధానంగా టెండర్ దక్కించుకున్న వ్యక్తులు కోర్టుకు వెళ్లారు. . నిర్మాణం చేసిన దానిలో కొంత భాగాన్ని వ్యాపారం చేయకుండా అధికారులు ఆపివేశారు. కేవలం షాపింగ్ కాంప్లెక్స్‌అద్దెలకు ఇచ్చారు. బిఎస్ఎన్ఎల్ ఒప్పందం ప్రకారం నెలకు ఒక లక్ష 16 వేల 700 రూపాయలు అద్దె చెల్లిస్తున్నట్లు తెలిపారు. అయితే రాజకీయ కక్షతో తమను ఇబ్బంది పెడుతున్నారని టెండర్ దారుల్లో ఒకరైన కందుకూరు పట్టణ వైసీపీ అధ్యక్షుడు షేక్ రఫీ మీడియాకు తెలిపారు.ఈ నేపథ్యంలో మున్సిపల్ అధికారులు 30,40 మంది పోలీసులతో వచ్చి షాపింగ్ కాంప్లెక్స్ లో గదులను అద్దెకు తీసుకున్న వ్యక్తుల సామాన్లను బయటపడేసి ఖాళీ చేయించారు. ఇది చర్చనీయాంశమైంది.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి : ఆర్‌టిఒ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టీవీయస్ లక్ష్మీ ఆధ్వర్యంలో స్కూల్, కాలేజీ, టూరిస్ట్ బస్సుల యాజమాన్యులకు ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్‌టిఒ టీవీయస్ లక్ష్మీ మాట్లాడుతూ టూరిస్ట్ బస్సు యజమాన్యులకు ఉద్దేశించి ప్రతి వాహనముకు సంబంధిచి రిజిస్ట్రేషన్ ధ్రువపత్రములో ఉన్నవిధముగా సీటింగ్ ఉండాలన్నారు. అదేవిధంగా ఫైర్ సిలిండర్ చెల్లుబాటు ఉండే విధంగా ఉండవలెనని, ఎమర్జెన్సీ ఎగ్జిట్ వెంటనే తీయుటకు వీలుగా ఉండే విధంగా చూసు కోవాల న్నారు. ఈ సందర్భంగా కందుకూరు నియోజకవర్గ పరిధిలోని 5 మండలాల స్కూల్, కాలేజీ బస్సుల యజమాన్యులకు స్కూల్, కాలేజీ పిల్లల భద్రత దష్ట్యా ప్రమాదాలు జరగకుండా తీసుకోవాలని సూచనలు చేశారు. ఎంవిఐ అనిల్ కుమార్, ఏ ఓ కే శివ ప్రసాద్, క్లర్క్ చంద్రకాంత్ ఉన్నారు.



మృత్యువుతో పోరాడి.. తుది శ్వాస విడిచి..


ప్రజాశక్తి-కందుకూరు : పట్టణంలోని శ్రీనగర్ కాలనీకి చెందిన తోకల రవితేజ గత నెల 30న రోడ్డు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలతో ఒంగోలు సంఘమిత్ర ఆస్పత్రిలో చేరి మత్యవుతో పోరాడారు. చివరికి ప్రాణాలు వదిలాడు. రవితేజ తల్లి తోకల వెంకమ్మ కందుకూరు ప్రభుత్వ ఏరియా వైద్యశాలలో పారిశుధ్య కార్మికురాలుగా పనిచేస్తుంది. ఆమెకు మధ్యాహ్న భోజనం క్యారేజీ ఇచ్చి తిరిగి వెళుతుండగా పట్టణంలోని పామూరు రోడ్డులో ఆటో కి మోటార్ సైకిల్‌ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో రవితేజకు ఆటో సైలెన్సర్ పొట్టలోకి గుచ్చుకుంది. దీంతో రవితేజ కిడ్నీలు తో పాటు అనేక అవయవాలు దెబ్బతిన్నాయి. రోడ్డు ప్రమాదానికి గురైన రవితేజని మెరుగైన చికిత్స కోసం ఒంగోలు రిమ్స్ తరలించారు. అనంతరం సంఘమిత్ర ఆసుపత్రిలో చేర్పించారు. రవితేజ వైద్య ఖర్చులకోసం రూ. 12లక్షలు అవసరమని డాక్టర్లు చెప్పారు. నిరుపేద కుటుంబం కావడంతో దాతలు సహకరించమని కోరుతూ సోషల్ మీడియాలో సమాచారం అందించారు. సోమవారం నుండి దాతలు సాయం చేయడం మొదలుపెట్టారు.మీ క్రమంలో రవితేజ మీతిచెందారు.

వరిగొండకు ప్రథమ బహుమతి

తోటపల్లిగూడూరు :సైన్స్ డ్రామా పోటీలలో తోటపల్లిగూడూరు మండలం వరిగొండ హై స్కూల్ విద్యార్థులకు జిల్లా ప్రథమ బహుమతి దక్కింది. నేషనల్ సైన్స్ డ్రామా ఫెస్టివల్ పోటీలలో జిల్లా పరిషత్ హైస్కూల్ వరిగొండ విద్యార్థులకు "రైతే రాజు స్మార్ట్ టెక్నాలజీతో" అనే నాటిక ప్రదర్శనకు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించింది.రాష్ట్రంలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది. నాటికను బయాలజీ ఉపాధ్యాయులు వై. శ్రీనివా సులు రచన, దర్శకత్వం బాధ్యతలు వ హించారు. స్మార్ట్ టెక్నాలజీని వాడుకొని రైతు పంటలు పండిస్తే అధిక లాభాన్ని వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవచ్చు అని తెలుపుతూ ఒక సందేశాత్మక నాటికను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ పోటీలు నెల్లూరులోని చెముడుగుంట సైన్స్ ప్రాంగణంలో జరిగాయి. జిల్లా సైన్స్ ఆఫీసర్ శివారెడ్డి నాటికి వేసిన విద్యార్థులకు, టీచర్లకు మెమొంటోలను అందించారు. హెచ్ఎం సురేంద్ర బాబు, 'ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

క్రీడా పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : గ్రామ స్థాయిలోని క్రీడాకారులలో ప్రతిభను గుర్తించి వారిని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడానికి సిఎం నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కషి చేస్తుందని ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. పట్టణంలోని బాలుర హైస్కూల్ గ్రౌండులో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సమన్వయంతో నిర్వహిస్తున్న డివిజన్ స్థాయి అండర్14, అండర్17 బాల బాలికల క్రీడా పోటీలను మంగళవారం ఎంఎల్ఎ నాగేశ్వరరావు ప్రారంభించారు. బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, డివిజన్ స్థాయి స్కూల్ ఫెడరేషన్ క్రీడాకారులు అధ్యక్షులు యు సుబ్రమణ్యం, ఎంఈఓ లు సుబ్బారెడ్డి, శర్మ, గర్ల్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ద్వారకా రాణి ఉన్నారు.



'పల్లా'ను కలిసిన మోషే

ప్రజాశక్తి-కందుకూరు :టిడిపి రాష్ట్ర కమిటీలో కార్యదర్శిగా అవకాశం కల్పించాలని కోరుతూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావును మంగళవారం టిడిపి జాతీయ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి గోచిపాతల మోషే అందజేశారు. స్పందించిన అధ్యక్షులు శ్రీనివా సరావు యువతకు పార్టీ కమిటీలలో అవకాశాలు ఉంటాయని హామీఇచ్చినట్లు మోషే తెలిపారు.

షటిల్ సర్వీస్ ప్రారంభం

పజాశక్తి-కందుకూరు : కందుకూరు ప్రాంత ప్రజలకు ఆర్‌టిసి శుభవార్త చెప్పింది,ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న కందుకూరు టు శింగరాయకొండ షటిల్ సర్వీస్ బస్సును ప్రారంభించడానికి నిర్ణయించారు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు విజ్ఞప్తి మేరకు కందుకూరు నుంచి శింగరాయకొండకు గతంలో ఉన్న నైట్ సర్వీస్‌బస్‌ను తిరిగి ప్రారంభిస్తున్నట్లు కందుకూరు డిపో మేనేజర్ ఆర్ శ్రీనివాసరావు తెలిపారు.

క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : ఉమ్మడి ప్రకాశం జిల్లా. స్త్రీపురుషుల. బాస్కెట్బాల్ జట్ల సభ్యులకి క్రీడా దుస్తులు సోమవారం టి ఆర్ ఆర్. ప్రభుత్వ. జూనియర్ కళాశాల బాస్కెట్బాల్ క్రీడా మైదానంలో బహుకరించారు. వీటిని నవులూరి మల్లికార్జునరావు. ఉమ్మడి ప్రకాశం జిల్లా. బాస్కెట్బాల్ అసోసియేషన్. చీఫ్ పాటర్న్. అందజేశారు

విద్యార్థులకు అభినందనలు

లింగసముద్రం :ఒంగోలులో ఇటీవల జరిగిన 69 వజిల్లా స్కూలు గేమ్స్ బ్యాడ్మింటన్ అండర్ -17 విభాగంలో పెద్దపవని భలేరావు జిల్లాపరిషత్ పాఠశాలకు చెందిన విద్యార్థులు పురిమి ధనుశ్రీ ,కొత్తకోట క్రాంతి సాయిలు జిల్లాలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. తిరుపతిలో జరుగునున్న రాష్ట్రస్థాయి పోటీలలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని పధానోపాధ్యాయులు టి .శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయుడు సిహెచ్.వెంకట కష్ణతెలిపారు.

పారిశుధ్య కార్మికులను ఆప్కాస్‌లో చేర్చాలి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణంలో రోజువారీ పారిశుద్ధ పనులు చేస్తున్న కార్మికులను ఆప్కాస్‌లో చేర్చుకోవాలని, వారికి కనీస వేతనాలు అమలు చేయాలని మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ధర్నాలో ఎపిమున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాపూరు సునీల్ కుమార్ పాల్గొని మాట్లాడారు. కావలి పట్టణంలో రోజువారి పారిశుధ్య కార్మికులుగా సుమారు వందమంది వరకు పనులు చేస్తూ ఉన్నారని తెలిపారు. వీరిలో కొంతమంది 10యేళ్ల నుండి మరి కొంతమంది 3, 4 సంవత్సరాల నుండి పారిశుధ్య పనులు చేస్తూ ఉన్నారని, వీరికి నెలంతా పనులు చేసిన రూ.10వేలకు


వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

మించి జీతాలు రావడం లేదని, ఇది చాలా దుర్మార్గమైన విషయమన్నారు. కనీస వేతనాలు కార్మికులకు అమలు చేయాల్సి ఉన్నప్పటికీ వాటిని అమలు చేయకుండా పనులు మాత్రం ఎక్కువ చేయిస్తున్నారని, వీరికి ప్రభుత్వ సెలవులు కానీ, కార్మిక చట్టాలు కానీ అమలు చేయడం లేదన్నారు. వచ్చే అతికొద్ది వేతనంతో కార్మిక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటూ జీవనం కొనసాగిస్తున్నారని అధికారులు గానీ, రాష్ట్ర ప్రభుత్వం గానీ, వీరిగోడు పట్టించుకోవటం లేదన్నారు. వీరికి యూనిఫారం, సబ్బులు, కొబ్బరి నూనెలు, ఇతర వస్తువులు కూడా ఇవ్వకుండా సంబంధిత అధికారులు మరీ అన్యాయంగా ఉన్నారన్నారు. ఇదిసరైన విధానం కాదని, ఇప్పటికైనా కనీస వేతనాలు అమలు చేయాలని కార్మిక చట్టాలను అమలు పరచి, ఈ కార్మికులందరినీ ఆప్కాస్‌లోకి తీసుకోవాలని, పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీ పోరాటానికి సిద్ధపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు పి.తిరుపాలు, యూనియన్ నాయకులు జె.బాబు, ఓ.రమేష్, పి.పోలయ్య, తురక సీనయ్య, జేమ్స్, మహిళా నాయకులు ఒంగోలు రాణి, గద్దెరాగమ్మ,నాగేంద్ర, సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, కార్మికులున్నారు.

రెవెన్యూ సమస్యలపై ధర్నా

ప్రజాశక్తి-మర్రిపాడు

మండల వ్యాప్తంగా ఉన్న రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం నవంబర్ 5 వరకు ఎపి రైతుసంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నారు. 2వ రోజు జిల్లా ఎపి రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగయ్య, సహాయ కార్యదర్శి ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ 22ఎ నిషేధిత జాబితాలో నుంచి అర్హత కలిగిన భూములను పరిశీలించి నిషేధిత జాబితా నుంచి తొలగించాలన్నారు. సిజెఎఫ్ఎస్ రద్దుచేసి సొసైటీలోని సభ్యులకు వ్యక్తిగతంగా భూములను పట్టాల రూపంలో అందజేస్తామని ప్రకటించి ఇంతవరకు పూర్తిస్థాయిలో భూములను ఇవ్వలేదని వాటిని అందజేయాలన్నారు. రైతులకు ఉన్న పట్టా భూములకు నోషనల్ ఖాతా నమోదు చేశారని నోషనల్ ఖాతాలను తొలగించి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సుదీర్ఘకాలం అసైన్డ్‌మెంట్ డీకేటీ పట్టాలు


రెవెన్యూ సమస్యలపై ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

పొందిన రైతులకు శాశ్వత పట్టాలు మంజూరు చేయమని ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నప్పటికీ ఇప్పటివరకు అమలు చేయడం లేదన్నారు. ఒక రైతు పేరున ఉన్న భూములను మరొకరి పేరు మీద నమోదు చేసి ఉన్నారని వాటిని సరిచేసి విచారించాలన్నారు. గత 30 సంవత్సరాల నుంచి ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటూ అనుభవిస్తున్న పేద మధ్యతరగతి రైతాంగానికి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్లతో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి రత్నయ్య, రైతుసంఘం మండల కార్యదర్శి బొల్లపల్లి సుధాకర్, ఐద్వా మండల నాయకురాలు శ్యామలమ్మ పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని తిమ్మాయిపాలెంలో జెవివి ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన ఆత్మకూరు పెంచలయ్య (బుజ్జి) సంతాప సభలో పలువురు పాల్గొన్నారు. కార్యక్రమంలో జెవివి గౌరవ అధ్యక్షులు డాక్టర్ గోపీనాథ్ పాల్గొని మాట్లాడుతూ ప్రస్తుత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కె.పోలయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు చక్రపాణి, కల్చరల్ టీం క్రాంతి భాగ్యలక్ష్మి, వేగూరు విజయ కుమార్, మహేష్, మోజేష్, దివాకర్ పాల్గొన్నారు. ఆట మాట పాట కార్యక్రమం నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కలిగించారు.

రోడ్డుకు మరమ్మతులు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఆత్మకూరు పట్టణంలోని మెయిన్ రోడ్‌లో పలుచోట్ల పెద్దపెద్ద గుంతలు ఏర్పడడంతో పట్టణ ప్రజలకు ఇబ్బందికరంగా ఉండడంతో రాష్ట్ర దేవాదాయ ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాలతో నెల్లూరుపాలెం నుండి ఆత్మకూరు సోమశిల సెంటర్ రోడ్డుకు మొత్తం మంగళవారం సోమశిల రోడ్డు సెంటర్ నుండి ఏర్పడిన గుంతలపై ప్యాచ్‌వర్క్ ప్రారంభించారు. ఈ పనులను స్వయంగా టిడిపి నాయకులు దగ్గరుండి పర్యవేక్షించారు. పర్యవేక్షించిన వారిలో ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ గోపవరం వెంకటరమణమ్మ ఆత్మకూరు పట్టణాధ్యక్షుడు తమ్ముల చంద్రారెడ్డి, ఆత్మకూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు కేత విజయభాస్కర్ రెడ్డి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి తోడేటి వెంకయ్య యాదవ్, పట్టణ నాయకులు ఖాదర్ భాషా ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : ప్రభుత్వ పథకాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మల్లికార్జున్ రెడ్డి పేర్కొన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీ పరిధిలోని ఆట్ల కాలనీలో కమ్యూనిటీ అవుట్ రీచ్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మెగా వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గిరిజన బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా ప్రధాని నిర్వహించిన జన్ జాతీయ గౌరవ్ దివస్ కార్యక్రమాలను 15 వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని గిరిజన ప్రాంతాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీలమ్మ, ఉప సర్పంచ్ మోహన్, ఎంపిటిసి సునీల్‌రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పురుషోత్తం, ఎపిఎం శారద, రమణయ్య, శ్రీనివాసులు, నిరంజన్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి-కావలి : డాక్టర్ రామ్‌సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డి.ఆర్. విశ్వోదయ బాలల దినోత్సవ సందర్భంగా జరిగిన సాంస్కృతిక పోటీలను స్థానిక ఎం.ఎం. హాలులో మంగళవారం ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ ప్రవీణ్ కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ రాష్మీ ప్రారంభించారు. డి.ఆర్. విశ్వోదయ బాలల దినోత్సవ సాంస్కృతిక పోటీలు డాక్టర్ రామ్ సెంటర్ ఆధ్వర్యంలో జవహర్ భారతి కళాశాల ఎం.ఎం. హాలులో ప్రముఖ పారిశ్రామికవేత్త, పద్మ విభూషణ్ రతన్ టాటా ప్రాంగణంలో ప్రారంభించిన సందర్భంగా ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ ప్రవీణ్‌కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ రాష్మీ మాట్లాడారు. విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయకుమార్ రెడ్డి అధ్యక్షత వహించగా, రామ్‌సెంటర్ చైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, డైరెక్టర్ కనం తాతిరెడ్డి, ఆర్గనైజర్ జ్యోతిర్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్రహ్మణ్యం నాయుడు, ఆర్ మల్లార్జు, పి.ప్రసాద్ రెడ్డి, మణికంఠ, బ్రహ్మయ్య పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతలుగా రామచంద్రయ్య, శ్రీనివాసులు, ప్రశాంతి, నారాయణ, కరుణశ్రీ, శేషు, అమరావతి వ్యవహరించారు.

పేదలను ఆదుకోవడమే లక్ష్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : పేద కుటుంబాలను ఆదుకుని వారి కళ్లల్లో ఆనందాన్ని చూడడమే తమ లక్ష్యమని శ్రీ సాంబశివ చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీ కంచి పరమేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని స్వర్ణసిటీ తన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచి పరమేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు పరిసర ప్రాంత గిరిజనుల కోసం గిరిజనులకు "పెళ్లికానుక" అనే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆత్మకూరులో నిరుపేద గిరిజన వర్గానికి చెందిన కొత్త వధూవరులకు పెండ్లి దుస్తులు, వధువుకు రూ.10వేల ఆర్థికసాయం అందజేస్తున్నట్లు తెలిపారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కడుముల సుధాకర్ రెడ్డి, తెలుగు భారతి సేవాసమితి సభ్యులు, పాల్గొన్నారు.

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని కోవూరు, కొడవలూరు, విడవలూరు మండలాలకు చెందిన ఎంపిక చేసిన ఛాంపియన్ రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆత్మ ప్రాజెక్టు డైరెక్టర్ మురళి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. నెల్లూరు శాస్త్రవేత్తలు శ్రీలక్ష్మి, మధుసూదన్, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త కిరణ్ కుమార్, డిఆర్‌సి ఎడిఎ మారుతీదేవి తదితరులు రైతులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో టెక్నికల్ ఎ.ఒ మేరీ కమలతో పాటు ఐదు మండలాల వ్యవసాయాధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని అన్ని గ్రామాల్లో ఈ సీజన్లో వచ్చే వ్యాధులపై ప్రజలకు మరింత అవగాహన కల్పించేలా ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఇనమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ నిరంజన్, డాక్టర్ ఇర్ఫాన్లు సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

ప్రజాశక్తి-కావలి : స్థానిక బలిజ కాపు సంక్షేమ సంఘం కార్యాలయంలో సంఘం ఆధ్వర్యంలో తండ్రి లేని 6మంది బిడ్డలకు ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు అలహరి నాగేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసులు, నున్న సచ్చిదానందం, బచ్చు ప్రసాదరావు, గరికల మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశాకార్యకర్తలకు సూచనలు

ప్రజాశక్తి-సంగం : సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అశోక్ కుమార్ ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఖాదర్ వలీ పాల్గొని ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలతో సమీక్ష నిర్వహించారు. వర్షా కాలంలో డెంగీ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసరాలు వితరణ

ప్రజాశక్తి-కావలి : నెల్లూరు పట్టణం నివాసులు తమ్ముల వేణుగోపాల్ - హైమావతి దంపతుల కుమార్తె తమ్ముల.నిఖిల పుట్టిన రోజు సందర్భంగా కావలి పట్టణానికి చెందిన ఆటో డ్రైవర్ సురేంద్ర కొనసాగిస్తున్న సంయుక్త సేవా సంస్థ ద్వారా మంగళవారం రెండు బంగారు కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, బియ్యం వితరణ చేయించారు. ఈ సందర్భంగా సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మాట్లాడుతూ కావలి పట్టణం తుపాన్ నగర్లోని రెండు కుటుంబాలకు యజమానులు ప్రమాదాలు బారినపడి మంచానికే పరిమితమై జీవిస్తూ ఉన్నారని తెలిపారు. ఈ రెండు కుటుంబాలను పి4 పథకం ద్వారా సంయుక్త సేవా సంస్థ దత్తత తీసుకొని వారికి అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

డాక్టర్ ప్రభాకర్ నాయుడుకు పరామర్శ



ప్రజాశక్తి-కావలి : ప్రముఖ వైద్య నిపుణులు, మాజీ మున్సిపల్ చైర్మన్, స్వర్ణాంధ్ర సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు గత రెండు నెలల నుండి అనారోగ్యంతో హైదరాబాద్‌లో వైద్యం పొంది సంపూర్ణ ఆరోగ్యంతో కావలికి విచ్చేసిన సందర్భంగా వివిధ స్వచ్ఛంద సంస్థ గౌరవ అధ్యక్షులు షేక్.బాషా ఆధ్వర్యంలో మంగళవారం స్వర్ణాంధ్ర సంస్థ ప్రతినిధులు ప్రేమపూర్వకంగా ఆత్మీయంగా కలుసుకొని ఆరోగ్య విషయం, యోగా క్షేమాల గురించి విచారించి సంతోషం సంతృప్తి వ్యక్తపరిచారు. కార్యక్రమంలో మీకోసం సేవాసంస్థ రాయపాటి దిలీప్ కుమార్, రత్నమ్మ ఫౌండేషన్ ఎంవి.ప్రసాద్ రావు, వాయిస్ ఆఫ్ ముస్లిం మైనారిటీ, మొఘల్ సలీంబేగ్, ఉదయ్యాంధ్ర సేవా ట్రస్ట్ డి.మధుసూదన్ రావు హ్యాపీ సేవాసంస్థ, ఎన్.డి మనోహరబాబు, తదితరులు పాల్గొన్నారు. మునుకుల రామచంద్రయ్య, బాల్జీ, పూల చిన్నా, తదితరులు హాజరయ్యారు.

బాల్య వివాహాలను నియంత్రించాలి

ప్రజాశక్తి-కావలి : సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలను నియంత్రించి, బాల్య వివాహ నిషేధ చట్టంపై అవగాహన పెంపొందించాలని లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం కావలి మండలం ఒట్టూరు గ్రామంలోని మోడల్ స్కూల్లో బాల్య వివాహ నిషేధ చట్టంపై అవగాహన సదస్సును నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఇందిర, ఉపాధ్యాయులు భాస్కరరావు, శ్రీహరి, సామాజిక కార్యకర్త అన్నవరపు శ్రీనివాసులు రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

- ప్రజాశక్తి వార్తకు స్పందన


రోడ్డు వేయిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి శాసనసభ్యులు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి సహకారంతో బోగోలు మండలంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్టు కోవూరుపల్లి గ్రామం 9వ క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు కప్పరాల తిప్ప నుండి ఆర్‌సిఎం చర్చి వరకు జాతీయ రహదారి రోడ్డు గుంతల మయం కాగా మంగళవారం టిడిపి బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై ఉన్న గుంతలను మరమ్మతులు చేసే కార్యక్రమాన్ని టిడిపి సీనియర్ నాయకులు ఇందుపూరు రామ్మోహన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఎల్ఎ సహకారం, మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన కప్పరాల తిప్ప నుండి ఆర్‌సిఎం చర్చ్ తాళ్లూరు రోడ్డు వరకు ఉన్న జాతీయ రహదారిపై పెద్దపెద్ద గుంతలు పడ్డాయని వాటిని తాత్కాలిక మరమ్మతులు చేస్తున్నామని తెలిపారు. కోవూరుపల్లి అంబేద్కర్ నగరంలో వర్షపు నీరు నిలిచిపోవడంతో వర్షపు నీటిని జెసిబి సహాయంతో తీసి చేశామని, తెల్లగుంట గ్రామంలో రైతులు పొలాల్లోకి వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని చెప్పడంతో సమస్యను పరిష్కరించామని తెలిపారు. అన్న ఇందుపూరు ధనుంజయ రెడ్డి మాజీ టిడిపి కన్వీనర్‌గా పనిచేశాడని ఆయన జ్ఞాపకార్థంగా కోవూరు పల్లి, బిట్రగుంట వాకర్స్ అసోసియేషన్ క్రీడామైదానానికి 11 సిమెంట్ బల్లలను అందజేశామని, టిడిపి తరఫున తమవంతు సహాయ సహకారాలు ఎప్పుడు అందిస్తామని తెలిపారు. సీనియర్ నాయకులు ఫిలిప్, రంగయ్య, పాశం రవీంద్రబాబు ఉన్నారు.

జెవివి ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి-కావలి


కావలిలో..

కావలి పట్టణ జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కావలి పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట.వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం కావలి పట్టణ, మండల చెకుముఖి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు. కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన కావలి ఉప విద్యాశాఖ అధికారి ఎం.హరిప్రసాద్, కావలి పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ. రవికుమార్ డాక్టర్ శ్రీరామ్, మనోహర్ బాబు, డాక్టర్ విజయ భాస్కర్ ఉదయం 10 గంటలకు పట్టణ / మండల చెకుముకి టాలెంట్ టెస్ట్ క్వశ్చన్ పేపర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కావలి ఉప విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలను విడనాడి శాస్త్రీయ దక్పధమును అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ బెజవాడ.రవికుమార్, డాక్టర్ శ్రీరామ్. మనోహర్ బాబు, డాక్టర్ విజయభాస్కర్ మాట్లాడుతూ ప్రతి విషయాన్ని గుడ్డిగా నమ్మకుండా ప్రశ్నించడం ద్వారా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ జెవివి ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి.హరినాథ్, ట్రెజరర్ టి.సుబ్బరామ శర్మ, కావలి ఉప విద్యాశాఖాధికారి ఎంఇఒ-1 బండి గోవిందయ్య, జెవివి జిల్లా ఉపాధ్యక్షులు పాపిశెట్టి.జానకిరామ్, కావలి జిల్లా పరిషత్తు బాలిక ఉన్నత పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ కె.కోటేశ్వరి, కావలి పట్టణ జె.వి.వి. ఉపాధ్యక్షులు శ్రీకర్ల.వెంకయ్య, కె.హరినారప రెడ్డి, ఎస్.కె ఖాదర్ బాషా, సహాయ కార్యదర్శి సి.హెచ్. శారద కార్యవర్గ సభ్యులు ఎస్.రమణయ్య, దిలీప్ కుమార్, రాచగిరి.బాబ్జి, మండవ.వెంకట రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : స్థానిక జెబిఆర్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక మండల కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చెకుముఖి టాలెంట్ టెస్ట్‌ను మంగళవారం నిర్వహించారు. మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు హెచ్ఎం శ్రీహరి పరీక్ష అట్టలు. పుస్తకాలు పంపిణీ చేశారు. జెవివి గౌరవ మండలం అధ్యక్షులు ఎస్‌కె రహమతుల్లా, కార్యదర్శి శ్రీశైల పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి ఘన సన్మానం



ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని బ్రాహ్మణపల్లి మోడల్ ప్రైమరీ స్కూల్‌లో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తూ పదవీ విరమణ పొందిన నూనె రామసుబ్బయ్యను పాఠశాల సిబ్బంది, సహచర పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంఇఒ తిరుపతయ్య మాట్లాడుతూ ఉన్నత వ్యక్తిత్వంతో పాటు ఉత్తమ విలువలు కలిగిన ఉపాధ్యాయుడిగా పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి వారు చేసిన సేవలను ఘనంగా కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం హెబ్సిబా, బ్రాహ్మణపల్లి క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, విశ్రాంత ఎంఇఒ జొన్నా సత్యనారాయణ, విశ్రాంత హెచ్ఎం కలిశెట్టి వెంకట రమణయ్య, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సుధాకర్, విజయభాస్కర్, రవీంద్ర, సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, బంధు మిత్రులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-ఉదయగిరి : నియోజకవర్గ స్థాయి భారత రాజ్యాంగ పోటీలకు విద్యార్థులు ఎంపికైనట్లు మండల విద్యాశాఖ అధికారి టి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై నియోజకవర్గస్థాయి కాంపిటీషన్స్‌ను ప్రారంభించామన్నారు. మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం క్విజ్ పోటీలపై నియోజకవర్గస్థాయి పోటీలను నిర్వహించారు. ఉపాధ్యాయులు సయ్యద్ జాఫర్ మోదిన్ అందరికీ భోజన వసతి కల్పించారు. కార్యక్రమంలో జడ్జీలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.శ్రీనివాస్, టి.కిషోర్ కుమార్ లెక్చరర్, డివి రమణ లెక్చరర్, జి.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పటిష్టంగా భద్రతా ఏర్పాట్లు



ప్రజాశక్తి-ఇందుకూరుపేట : పర్యాటకులకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టతరమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు తహశీల్దారు గోపికృష్ణ తెలిపారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగళవారం ఇందుకూరుపేట మండలంలోని మైపాడు తీరాన్ని అధికారులతో కలిసి పర్యవేక్షించారు. కార్తీక పౌర్ణమికి వచ్చే భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలను జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నాగేంద్రబాబు, ఎస్ఐ నాగార్జున రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీహరికోట ప్రసాద్, మత్స్యకార నాయకులు పామంచి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.


చెరువు వద్ద పారిశుధ్య పనులు



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : కార్తీక మాసంలో లక్ష దీపోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆత్మకూరు పట్టణ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలోని టిడిపి నాయకులు, మంగళవారం ఆత్మకూరు చెరువు శుభ్రంగా లేనందున మున్సిపాలిటీ వారి సహకారంతో చెరువు ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి మహిళా అధ్యక్షురాలు పులిమి.శైలజారెడ్డి, కౌన్సిలర్లు సురా.భాస్కర్ రెడ్డి, కొప్పోలు రమాదేవి, పొడమేకల పెంచలయ్య, మహబూబ్ బాషా, జిల్లా తెలుగు యువత మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు నాయుడు, టిడిపి నాయకులు చిన్నబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పూరిల్లు దగ్ధం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కొండ బిట్రగుంట పంచాయతీ శ్రీ బీలకూట క్షేత్ర శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వెనక ఉన్న గిరిజన కాలనీలో మంగళవారం రైతు ఉదయగిరి శ్రీనివాసులు పూరీ ఇల్లు ప్రమాదవశాత్తు అగ్నికి ఆహుతైంది. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమాదం జరిగిందని, పంట పొలం కోసం దాచి ఉన్న రూ.లక్ష నగదు, ఇంట్లో ఉన్న అన్ని సామాన్లు అగ్నికి ఆహుతయ్యాయి. టిడిపి సీనియర్ నాయకులు రాయి విజయ్‌యాదవ్ స్థానికులు మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన పూరిళ్లు కావడం తో మంటలు తొందరగా వ్యాప్తి చెంది పూరిల్లు పూర్తిగా కాలిపోయింది.



'శాంతినికేతన్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్‌లో శాంతినికేతన్ స్కూల్ విద్యార్థులు ప్రథమ స్థాయిలో నిలిచారు. నవంబర్ 23న జరిగే జిల్లా స్థాయి పోటీలకు జి.తేజస్విని 8వ తరగతి, కె.జోషిక 9వ తరగతి, వి.లౌక్య 10వ తరగతి విద్యార్థులు ఎంపికయ్యారు. వీరికి స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ అభినందనలు తెలియజేశారు.

'గండికోట'కు ప్రశంసాపత్రం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : మూడు దశాబ్దాలుగా తెలుగు సాహితీ రంగంలో అలుపెరగని కృషి, పద్య, గద్య పోటీలతో వేలాది విద్యార్థులకు భాషా మధురిమలను పంచుతున్న బుచ్చిరెడ్డిపాలెం మున్సిపాలిటీ రామచంద్రాపురం ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు, సాహితీవేత్త గండికోట సుధీర్ కుమార్ ఆచార్య నన్నయ యూనివర్సిటీ, ఉన్నత్ భారత్ అభియాన్ నిర్వహించిన జాతీయ సదస్సులో "తెలుగు సాహిత్యం- భాషా బోధన మనోవికాసం" అను అంశంపై జాతీయ సదస్సులో పరిశోధనా పత్రం అందజేసి అభినందనలు అందుకున్నారు. కార్యక్రమంలో దువ్వూరు విజ్ఞాన సమితి ట్రస్ట్ అధ్యక్షుడు బి.సురేంద్రనాధరెడ్డి, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు ఎ.జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విద్యార్థులు సైన్స్‌పై అవగాహన పెంచుకోవాలని బిఎస్ఆర్ హాస్పిటల్ అభినేత్రి డాక్టర్ షకీలా పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోనే జన విజ్ఞాన వేదిక ఆత్మకూరు మండల శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఆత్మకూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో జరిగాయి. ఈ చెకుముకి ప్రశ్నాపత్రాలను ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఆత్మకూరు ప్రధానోపాధ్యాయురాలు, ఆత్మకూరు ఎంఇఒ-1 సిహెచ్ అనంతలక్ష్మి ఆవిష్కరించారు. ఈ మండలస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో ఆత్మకూరు మండలంలో గల 12 ప్రభుత్వ, 8 ప్రయివేటు, కలిపి మొత్తం 20 ఉన్నత పాఠశాలల కు సంబంధించిన 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తదుపరి పాఠశాల స్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు, మండలస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు బి.ఎస్.ఆర్. హాస్పిటల్ అధినేత అయినటువంటి డాక్టర్ షకీలా బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఎంఇఒ-2 చలపతి, జెవివి సీనియర్ నాయకులు మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ ఎస్‌కె.సంధాని, బడుగు శ్రీనివాసులు, నజీర్, జెవివి నెల్లూరు జిల్లా కోఆప్టేట్ సభ్యులు వంటేరు మల్లికార్జున, యుటిఎఫ్ నాయకులు బి.శివప్రసాద్, ముజీబ్, జెవివి కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోటి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రయివేటుపరం చేయడాన్ని నిరసిస్తూ విశ్వనాథరావుపేట పంచాయతీలో కోటి సంతకాల సేకరణలో మంగళవారం వైసిపి కావలి ఇన్‌ఛార్జ్ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పాల్గొన్నారు. వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిటిసి, మండల ఎస్‌సిసెల్ అధ్యక్షులు ఎకె సుందర్ రాజ్, యువత నాయకులు వరుణ్, గుత్తి సుధాకర్, సీనియర్ నాయకులు మధు, బిట్రా రమేష్, బొంది నరేంద్ర కుమార్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు సత్కారం


కమిషనర్‌ను సత్కరిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-కావలి : మొంథా తుపాన్ నేపథ్యంలో కావలి పురపాలక సంఘం ముందస్తుగా తీసుకున్న చర్యలను ప్రశంసిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా 1న సిఎం క్యాంప్ ఆఫీస్‌లో కావలి పురపాలక సంఘం కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ "మొంథా సైక్లోన్ ఫైటర్" అవార్డు తీసుకున్నారు. ఈ మేరకు మంగళవారం కమిషనరు ఛాంబర్‌లో ఇరువురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు బషీర్, నాగేశ్వరరావు, డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సాయిరాం, అసిస్టెంట్ ఇంజనీర్, శానిటరీ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రీలు, పురపాలక సంఘ సిబ్బంది కమిషనర్‌ను సన్మానించారు.

రైతులకు శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సముదాయంలో ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలోని ఆత్మకూరు, అనంతసాగరం, అనుమసముద్రంపేట మంగళవారం ఛాంపియన్ రైతులకు సమగ్ర వ్యవసాయ పద్ధతులపై శిక్షణ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వ్యవసాయ పరిశోధనా శాస్త్రవేత్త డాక్టర్ వి.సురేఖ దేవి, ఆత్మకూరు మండల వ్యవసాయ అధికారి కె.కిషోర్ బాబు, జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి రామ్మోహన్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ బాల కోటేశ్వరరావు, ప్రస్తుతం పశువుల, జీవాలకు ప్రస్తుతం ఆశిస్తున్న రోగాలను అందిస్తున్న టీకాల వివరాలను వివరించారు. డిఆర్‌సి వ్యవసాయ అధికారి గీతాకుమారి, ఎఎస్‌పేట మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు, రైతులున్నారు.

15న మహిళా సదస్సు

ప్రజాశక్తి-నెల్లూరు : 15వ తేదీ విజయవాడలో జరుగుతున్న మహిళా సదస్సుకు మహిళలను పంపించి జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు నేలపాటి రఘురామయ్య, ఆలూరు తిరుపాలు కోరారు. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా కమిటీ సమావేశం సోమవరం నేలపాటి రఘురామయ్య అధ్యక్షతన నెల్లూరులోని కెవిపిఎస్ ఆఫీసులో జరిగింది. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, జిల్లా కమిటీ సభ్యులు గోని.దయాకర్, కే జాన్, గరికపాటి సురేష్, నూకలపాటి మోహన్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీస్ మానిటరింగ్ కమిటీ సభ్యులు శేషం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.